## అధ్యాయము 5

# సహనము మరియు దుర్నీతి

1 కొరింథీ పత్రికలోని మొదటి నాలుగు అధ్యాయములు సంఘములోని విభజనలను గూర్చి పౌలు చింతను ఏకముగా తెలియజేస్తున్నాయి. కొరింథులోని సహోదరులు కొంతమంది ఉప్పొంగుట (4:19), విభజనలకు దారితీసినది. ఈ అనైక్యతను గూర్చి చర్చించిన తరువాత, అపొస్తలుడు మరొక సమస్య వైపునకు తిరిగినాడు. ఈ కొరింథీయులు గర్వముగా పౌలు అధికారమును సవాలు చేసినారు (4:18 చూడండి). ఈ సమస్యను పౌలు పరిష్కరించవలసియున్నది, మరియు ఆయన పరిష్కరించినాడు.

అయినప్పటికి, పౌలు అపొస్తలత్వపు అధికారమును సవాలు చేయుటకు కొరింథులో కొందరిని నడిపించిన అదే గర్వము క్రీస్తు శరీరమును వర్ణించు పరిశుద్ధతను నిర్లక్ష్యము చేయుటకుకూడ కారణమై నది. దేవుని సేవించుటకు దైవకేంద్రిత నైతిక పద్ధతి ఎల్లప్పుడు ఆధారమైయుండగా, కొరింథులో నైతికతను చర్చించు పనిలో అపొస్తలుడు ఉన్నట్టు తెలియజేసిన దాఖలాలు మనకు లేవు. అయినప్పటికి, అపొస్తలుడు శ్రద్ధ నిలుపునట్లు తీవ్రమైన సమస్య ఇప్పుడు వచ్చినది. సంఘముతో తన్నుతాను గుర్తించుకొనిన ఒక వ్యక్తి, కొరింథులోని క్రైస్తవులు ఎవరితోనైతే పూర్తి సహవాసమును పంచుకొనినారో ఆ వ్యక్తి, బహాటముగా తన స్వంత తండ్రి భార్యతో అవినీతి సంబంధములో జీవిస్తున్నాడు. ఈ సంగతితో పౌలు పూర్తిగా విస్మయము చెందినాడు.

ఆ మనిషి ప్రవర్తన క్షమింపరానిది, మనస్సాక్షికి ఎలాంటి నొప్పితగల కుండ సంఘము ఈ పాపమును సహించుట పౌలుకు వర్ణించలేనిదిగా కనిపించినది. ఈ విషయములో సంఘమంతా తప్పిపోయినది.

### పాపమును పరిశుద్ధపరచుట (5:1-5)

**1మీలో జారత్వమున్నదని వదంతి కలదు. మీలో ఒకడు తన తండ్రి భార్యను**
**ఉంచుకొన్నాడట. అట్టి జారత్వము అన్యజనులలోనైనను జరుగదు. 2ఇట్లుండియు,**
**మీరుప్పొంగుచున్నారేగాని మీరెంతమాత్రము దుఃఖపడి యీలాటి కార్యము**
**చేసినవానిని మీలోనుండి వెలివేసినవారు కారు. 3నేను దేహ విషయమై దూరముగా**
**ఉన్నను ఆత్మవిషయమై సమీపముగా ఉండి, మీతోకూడ ఉండినట్టుగానే యిట్టి**
**కార్యము ఈలాగు చేసినవానినిగూర్చి యిదివరకే తీర్పు తీర్చియున్నాను. 4-5ఏమనగా,**
**ప్రభువైన యేసు దినమందు వాని ఆత్మ రక్షింపబడునట్లు శరీరేచ్ఛలు నశించుటకై మన**

**ప్రభువైన యేసు క్రీస్తునామమున మీరును, నా ఆత్మయు మన ప్రభువైన యేసుక్రీస్తు బలముతో కూడి వచ్చినప్పుడు, అట్టి వానిని సాతానునకు అప్పగింపవలెను.**

**వచనము 1.** పాపమును గూర్చి తూతూమంత్రముగా చర్చించటము పౌలుకు ఇష్టములేదు. ఆ అంశమును గూర్చిన అతని పరిచయము అతని చదువరులకు పిడుగుపాటు లాంటిది. **వదంతి కలదు** (వాస్తవముగా తెలియజేయబడినది) అని అతడు ప్రారంభించినాడు. రక్షకుడు మరియు విమోచకుడు అయిన యేసుక్రీస్తు నామమును ధరించిన ప్రజలు అన్యులుకూడ సిగ్గుపడుటకు కారణమైన **జారత్వమున్నదని** బహిరంగముగా ధ్రువపరచు చున్నారు. పౌలు ఆ పురుషుని పేరుగాని, స్త్రీ పేరుగాని, జంట పేరుగాని చెప్పలేదు. అతడు సంఘు విషయములో నిరుత్సాహము చెందినాడు. నటించు జ్ఞానము మరియు వివేకవంతమైన వాదములతో, అలాంటి సిగ్గుమాలిన ప్రవర్తనను సహించుటకు ఇష్టపడుట ద్వారా క్రీస్తును గూర్చి వారికి ఎంతతక్కువ తెలుసో కొరింథీ క్రైస్తవులు తెలియజేసినారు.

పాపములో జీవిస్తున్న పురుషుడు మరియు దానిని సహిస్తున్న సంఘముపై అపొస్తలుని తీర్పు కేంద్రీకరించబడినది; వాస్తవముగా స్త్రీనిగురించి చెప్పుటకు అతనికేమీలేదు. ఆమె ఈ పరిస్థితులకు వచ్చునట్లు బలవంతపెట్టబడి యుండవచ్చును, లేక ఆమె అవిశ్వాసియై యుండవచ్చును. అయితే పురుషుడు, **అన్యజనులలోనైనను జరుగని** అలాంటి పాపములో జీవిస్తున్న క్రైస్తవుడు. తన ప్రాథమిక సంబంధమును తెలుపుతూ, వారి ముఖములు త్రిప్పుకొని, ఈ పాపముతో వ్యవహరించని సంఘు సభ్యుల వైపు పౌలు తన మాటలను త్రిప్పినాడు.

వావివరసలు తప్పి వ్యభిచరించుటను మోషే ధర్మశాస్త్రము జాగ్రత్తగా నిర్వచించినది (లేవీయ. 18:8; 20:11; ద్వితీ. 22:30; 27:20). గ్రీకు సమాజము కొన్నిసార్లు వావివరసలు తప్పి వ్యభిచరించు ఆకర్షణను తెలియజేసినది, అయితే సాధారణముగా దానిని ఏవగింపుతో చూచెడి వారు. గ్రీకు సంస్కృతిలో వావివరసలు తప్పి వ్యభిచరించుట సాధారణ అంగీకారమనునది ఆధారము లేకుండ చేసే ఒక సూచన. అయితే, అన్యుల నీతినియమాల బిగిలేని ప్రమాణాల మధ్యకూడ, తన తండ్రి భార్యతో ఈ పురుషుని సంబంధమును సహించినప్పుడు సంఘము తన మంచి పేరును కాంతివిహీనము చేసికొనినది.

కొరింథులో ఒక క్రైస్తవ వ్యక్తి తన తండ్రి భార్యతో లైంగిక సంబంధమును కలిగియున్నాడను సంగతిని పౌలు ఒకవేళ క్లోయె ఇంటివారి నుండి విని ఉంటాడు (1:11), లేక ఒకవేళ అతడు 16:17లో తెలిపిన ప్రతినిధులలో ఒకనినుండి విని ఉంటాడు. పౌలు స్పందనలోని మాటతీరు అతని అపనమ్మికను మరియు నిరుత్సాహమును చూపిస్తుంది. "నేను దీనిని ఖండిస్తాను. ఇంత ఘోరమైన దుర్నీతిని వారు సహిస్తున్నారని నేను నమ్మలేకపోతున్నాను" అని ఆయన వ్రాయుసినప్పుడు అతని తలలో గర్జిస్తున్న ఆలోచనలను ఒకడు ఊహించుకొనవచ్చును. అపొస్తలుడు "బెత్తముతో వారియొద్దకు రావలెనని" అనుకొనినాడు (4:21). "నేను అలాంటి తీవ్రమైన భాషను వాడినందుకు మీరు ఆశ్చర్యపోతున్నారా, నేను బెత్తముతో రావలెనని ఎందుకు

ఆలోచించినాను? మీలో సంభవిస్తున్న ఒకసంగతి మీతో చెప్పనివ్వండి. దుర్నీతివలన క్రీస్తు శరీరము అపవిత్రపరచబడుచున్నది మరియు అంతకన్న చెడిపోతున్నది - మీరు దానిని తేలికగా తీసికొంటున్నారు!" అని అతడు పొందికగా చెప్పినాడు.

**తన తండ్రి భార్య** అని చెప్పుటద్వారా కచ్చితముగా అపొస్తలుని ఉద్దేశమేమిటి అనునది నిశ్చయముగా తెలియదు. ఒకవేళ ఆమె ఆ పురుషుని శరీర సంబంధమైన తల్లైతే, అపొస్తలుడు దానిని తప్పకుండ ఉదహరించి ఉండేవాడు. పౌలు "తన తల్లితో కాక స్పష్టముగా తన సవతి తల్లితో లైంగిక సంబంధము పెట్టుకొనిన వ్యక్తితో" వ్యవహరిస్తు ఉండి ఉండవచ్చును.[1] ఆ వ్యక్తియొక్క సొంత తల్లి, తన తండ్రి మొదటి భార్యయై యుండవచ్చును, మరియు ఆమె మరణించి ఉండవచ్చును. అతని తండ్రి యౌవనురాలైన స్త్రీని వివాహము చేసికొనియుండవచ్చును, ఒకవేళ అతని కుమారుని వయస్సంత వయస్సు ఉన్న స్త్రీని పునర్వివాహము చేసికొని యుండవచ్చును. కుమారుడు తన తండ్రియింట నివాసము ఏర్పరచుకొని ఉంటాడా? అతడు తన తండ్రి భార్యను చెరిపి వివాహబంధమును భంగపరచినాడా? అతని తండ్రి మరణించి ఉంటాడా? ఈ దుర్నీతికి ఏదైనా ఒక భావోద్రేకపు సంక్షోభము ప్రారంభ విషయమైనదా?

చివరిలో ఈ వ్యవహారము యొక్క వివరములలో చిన్నతేడా వచ్చినది; అది దుర్మార్గమైనది మరియు క్షమింపరానిది. ఒకవేళ అన్యులలో ఒకడు అలాంటి ప్రవర్తనను ఎదురు చూడవచ్చును, అయితే సంఘము పరిశుద్ధమైన ప్రజలు మరియు దేవుని పేరు ధరించినవారు.

పౌలు తరువాత తన తండ్రి భార్యతో జీవిస్తున్న వ్యక్తిని జారుడు πόρνος (*pornos*) అని సూచించినాడు. గ్రీకులో πόρνη (*pornē*) అనుమాట వాడబడినది. దాని అర్థము a prostitute. దాని నామవాచకము πορνεία (*porneia*) గ్రీకు ప్రపంచములో పడుపువృత్తి చేయు అర్థములో వాడబడినది. క్రొత్తనిబంధనలో, అన్నిరకముల లైంగిక దుర్నీతికి విస్తృతార్థములో వాడబడినది. హెల్లేనియులు, యూదా నైతికవాదులు వాడినట్లు క్రొత్తనిబంధన గ్రంథకర్తలు దానిని సాధారణముగా *porneia*గా వాడినారు. వారు ప్రతివిధమైన బాహ్యలైంగిక సంబంధమును తెలుపుటకు ఈ మాటను అన్వయించినారు. అది వావివరసలు లేని వ్యభిచారమును, పడుపువృత్తిని, మరియు పురుష సంయోగమును చేర్చునంత విస్తృతమైనది.[2]

వాస్తవ సంఘటనలు మరియు అనుభవముల సందర్భములో క్రొత్తనిబంధన నైతికతలను చర్చిస్తుంది. నైతిక అవసరతలలో విశ్వాసము చేరియున్నదని కనుగొను క్రమములో సంఘమున్నది. కొన్ని మంచివి మరికొన్ని చెడ్డవని, క్రైస్తవులు ఎదుర్కొను ప్రతి నైతిక పరిస్థితిని క్రమముగా ఒక జాబితా తయారుచేయు ప్రయత్నమును పౌలు చేయలేదు. వాస్తవానికి, అతడు మరియు ఇతర క్రొత్తనిబంధన గ్రంథకర్తలు పాపము ద్వారా వశపరచుకొనబడిన ప్రజలతో వారు జరుపు ప్రతిచర్య ద్వారా నైతిక విలువలను బోధించినారు. కొన్నిసార్లు వారు ఓర్పుతో బతిమాలుకొనేవారు, మరికొన్ని సార్లు అధికారముతో చెప్పేవారు. దానిని ఎదుర్కొంటుండగా వారు పాపముతో వ్యవహరించేవారు.

తన తండ్రి భార్యతో పాపములో జీవిస్తున్న వ్యక్తి సందర్భములో, కొరింథులోని

సంఘము దేవుని నైతిక అధికారము చొప్పున జీవించుటలో తప్పిపోయినది. నేటి సంఘములోని తప్పిదములు అదే క్రమమును అనుసరించుచున్నవి. సంఘ నైతికత లోకముముందు ఎల్లప్పుడు దాని గౌరవమును రూఢిపరచుకొను చున్నది. నైతిక జీవితములు జీవించు క్రైస్తవులు తప్పిపోవుటనగా, క్రీస్తును గూర్చిన వారి ప్రకటన లోకములో శ్రద్ధగా విని గ్రహించబడలేదని అర్థము. క్రైస్తవ నీతి మరియు క్రైస్తవ బోధ రెండు విడదీయబడనంతగా కలిసిపోయినవి. దేవుని కుమారుడుగా క్రీస్తునందలి విశ్వాసము యొక్క గందరగోళమునుండి భక్తి జీవితము ప్రవహిస్తుంది.

**వచనము 2.** అవిశ్వాసపు స్థితిలో పౌలు పరిస్థితిని సంబోధించినాడు. అలాంటి సిగ్గుమాలిన ప్రవర్తనను న్యాయమని వారెలా నిరూపిస్తారు? అంత స్పష్టమైన దుర్నీతిని వారు చూచి చూడనట్లు ఉండి వారొకవేళ తెలివిగలవారమని అనుకొనుచున్నారా (KJV)? వారొకవేళ **గర్వముతో** (πεφυσιωμένοι, *pephusiōmenoi*; 5:2) ఉప్పొంగుచున్నారా? ఈ భక్తిలేని స్థితినిబట్టి వారు **దుఃఖించవలసిన** పనిలేదా? తోటి విశ్వాసి దుర్నీతి ప్రవర్తననుబట్టి వారు సిగ్గుతో నింపబడవలసిన పనిలేదా? **యీలాటి కార్యము చేసినవానిని** వారి మధ్యనుండి వెలివేయవలసిన పనిలేదా?

సంఘము, దుర్నీతిపరుడైన ఈ సహోదరుని పిలిచి తన ప్రవర్తనను గూర్చి లెక్క ఒప్పజెప్పవలెనని అడిగినట్లయితే దేవుని ద్వారా తనకను గ్రహింపబడిన జ్ఞానమును చూపించగలిగేది (1:30). నైతికతయొక్క భక్తిగల అసలు నమూనాలను ప్రజలు ఆమోదించినప్పుడు, ఫలితముగా జ్ఞానము వస్తుంది. వారున్నట్లుగా, చుట్టూ ఉన్న అన్యసమాజ ప్రజల మర్యాదతో కూడిన యోగ్యతలకు సమానముగానైనను కొరింథీ క్రైస్తవులు జీవించుటలేదు. ఈ పరిస్థితులలో, ఈ మనిషిని అంగీకరించుటలో విభజనకు ఫలితమైన ఉప్పొంగుటకంటె, దుఃఖించుట, పశ్చాతాపపడుట మరింత యోగ్యముగా ఉండెడిది. వారు సరిగా విచారమును వ్యక్త పరచినారా? క్రైస్తవ సమాజము అలాంటి ప్రవర్తనను అంగీకరించదు. పాపముతో జీవిస్తున్న మనిషిని వారి మధ్యనుండి **వెలివేయవలసినది.**

**వచనము 3.** కొరింథీ సంఘమునకు సహాయపడుటకు వ్యక్తిగతముగా దర్శించు విషయములో పౌలు ఆటంకపరచ బడినప్పటికి, అతడు ఆత్మలో వారితోకూడ ఉన్నాడు. **నేను దేహవిషయమై దూరముగా ఉన్నను ఆత్మవిషయమై సమీపముగా ఉండి**, అనుటలో అపొస్తలుని యొక్క కచ్చితమైన ఉద్దేశమేమిటి? అతని వ్యక్తిగత ప్రసన్నత మరియు అతడు వ్యక్తిగతముగా వారిలో ఉంచవలెననుకొనినది అతడు సంఘమునకు ఇస్తున్న హెచ్చరికకు ప్రత్యామ్నాయమా? బహుశా ఆ మాటలు మరింత బరువును సూచిస్తున్నాయి.

5:3లో "నేను" ἐγώ, *egō*ను నొక్కిచెప్పుట, 5:2లో "నీవు" (ὑμεῖς, *humeis*) ను నొక్కిచెప్పుటకు విరుద్ధమయినది, ఈ విషయములో తన తీర్పును చెప్పుటకు అతడు వారితో భౌతికముగా ఉండవలసిన పనిలేదని అపొస్తలుడు తెలియజేసినాడు. అతని మనస్సు, హృదయముతో పౌలు కొరింథులో వారితో ఉన్నాడు. వారి కూడికలలో అతడు కనిపించని అతిథి. అతడు **వారితో ఉన్నట్లుగా, ఈ కార్యము ఈలాగు చేసినవానిని గూర్చి యిదివరకే తీర్పు తీర్చియున్నాను** అని పౌలు చెప్పినాడు. క్రీస్తు అపొస్తలుడుగా,

విశ్వాసముతో జీవించుటలో నైతిక అధికారములు, విలువలు చేరియున్నవని పౌలు తెలియజేసినాడు.

**వచనములు 4, 5.** 5:4, 5 తర్జుమాలు వేరువేరుగా ఉన్నాయి, ఎందుకంటె **మన ప్రభువైన యేసుక్రీస్తు నామమున** అను వాక్యము దేనిని నడిపిస్తుందో తెలిసికొనుట కష్టము. NRSV మూడవ వచనమును నాలుగవ వచనముతో కలిపినది, దీని ఫలితముగా, "యీలాటి కార్యము చేసిన వానిని నేను ఇంతకుముందే మన ప్రభువైన యేసుక్రీస్తు నామమున తీర్పు తీర్చియున్నాను" అని చదువబడుతుంది. NIV ఈ వాక్యమును సంఘ కూడికతో కలిపి క్రింది తర్జుమాను ఇస్తుంది, "మీరు సంఘముగా కూడునప్పుడు . . . , మన ప్రభువైన యేసుక్రీస్తు శక్తి ప్రసన్నమవుతుంది." తప్పుచేసినవానిని సాతానునకు అప్పగింపవలెనను పౌలు నిర్ణయమును స్పష్టపరుస్తున్నట్లు, NASB ఈ వాక్యమును తెలిపినది. అదిలా చెబుతుంది, "మన ప్రభువైన యేసు నామమున," **మీరు సంఘముగా కూడునప్పుడు** . . . వ్యత్యాసములు అల్పమయినవి, అయితే, నేను ఇంతకుముందే అ వ్యక్తికి తీర్పు తీర్చినానని పౌలు స్థిరముగా చెప్పుటను NRSV ఆమోదిస్తుంది (5:3).

**మన ప్రభువైన యేసు బలముతో** అను వాక్యము దేనిని మార్పు చేస్తుందో దానికి సంబంధించి ప్రశ్న ఉత్పన్నమవుతుంది. "మన ప్రభువైన యేసు శక్తి"ద్వారా పౌలు ఆత్మీయ సన్నిధి వారితో ఉన్నదా, లేక పాపములో జీవిస్తున్న వ్యక్తిని సాతానునకు అప్పగిస్తున్న ఆయన పనితో ఆ వాక్యము కలుపబడినదా? ఈ ప్రశ్నలు, ఎక్కువ భాగము సాంకేతిక నైపుణ్యతలకు సంబంధించినవి; అయితే, ఈ వచనము మరియు దానిని అనుసరించి వచ్చు ఇతర వచలనముల భావము స్పష్టముగా ఉన్నది. అపొస్తలుడైన పౌలు యొక్క అధికారము, యేసు పేరుతో జతచేయబడి, విశ్వాసుల శరీరములో రోతపుట్టించే దుర్నీతిని అంగీకరించుట సహించరానిదని ప్రకటిస్తుంది.

ఇక్కడ మరియు 1 తిమోతి 1:20లో (హుమెనైయును అలెక్సంద్రును గూర్చి మాటలాడినప్పుడు) మాత్రమే **అలాంటి వానిని సాతానునకు అప్పగింపవలెనని** పౌలు సంఘమునకు ఆజ్ఞాపించినాడు. ఆ మాటలు దేనిని సూచించినా, దేవుని ప్రజలైన సంఘ సహవాసమునుండి, తప్పుచేసినవాడు వేరుచేయబడవలెనని పౌలు స్పష్టముగా ఎదురు చూచినాడు. ప్రజల నమ్మకములు మరియు ప్రవర్తనలపై క్రీస్తు ప్రభావమును ఉపయోగించుటకు సంఘము ఒక పరిధి. క్రీస్తు శరీరమునకు బయటి లోకమంత కలిపి సాతాను రాజ్యము.

సాతానునకు అప్పగించుట **అతని శరీరమును నాశనము చేయుట** ఎలా అవుతుంది? పౌలు సాతానును, దేవుని క్రమ శిక్షకునిగా ఎదురు చూచినాడని నమ్ముట కష్టము. **ప్రభువైన యేసు దినమందు అతడు రక్షింపబడునట్లు** సాతాను ఆ మనిషిని రూపిస్తాడని అతడు కచ్చితముగా చెప్పుటలేదు. దాని నాశనకరమైన ప్రయత్నములు కనబడకుండునట్లు పాపమునకు ముసుగు వేసిన దేవుని ప్రజలతో అస్థిరమైన సంబంధమును కొనసాగించుచుండగా, పాపములోనికి కొద్దికొద్దిగా వెళతామని ఒకవేళ పౌలు ఉద్దేశమైయుండవచ్చును. ఒకవ్యక్తి సాతానునకు అప్పగింపబడినప్పుడు మరియు సంఘముతో తన సహవాసము కఠినమైనప్పుడు, అతడు తన పాపములను

ప్రత్యక్షముగా ఎదుర్కొనునట్లు బలవంతపెట్టబడతాడు. ఈ విధముగా, “అలాంటి వానిని సాతానునకు” అప్పగించవలె ననుకొనిన ఉద్దేశము - అనగా రక్షించవలెనను ఉద్దేశము - నెరవేర్చబడవచ్చును. తన పాపపు నలుపును ఆ వ్యక్తి చూచినప్పుడు, అది తన అవమానకరమైన ప్రవర్తనలో పాతుకుపోయిన నాశనకరమైన శరీర కోరికలకు ఫలితమై యుండ వచ్చును. సాతానుడు దేవుని క్రమ శిక్షకుడుగా పని చేసే వ్యక్తి అయినప్పుడు, అతడు అయిష్టముగా అలా చేయవచ్చును. పాపము దానికది పోషింపబడినప్పుడు హీనస్థితిని కంటుంది, పాపము యొక్క విచారకర ఫలితములు ఒకడు తన తెలివిని తెచ్చుకొనుటకు కారణమ వుతాయి (లూకా 15:17).

శరీరమును నాశనముచేయుట అనగా (అపొ. 5:1-11లో అననీయ, సప్పీరాలు మరియు అపొ. 13:8, 11లో గారడివాడి సందర్భములో వలె) నిజమైన భౌతిక ఫలితములను సూచిస్తుందని కొందరు అనుకొనినారు. విషయము అలాంటిదైతే, భౌతిక రోగములు మరియు పాపము ఎల్లప్పుడు ప్రత్యక్షసంబంధము కలిగి ఉండెడివి, పలితము, బైబిలు బోధతో సమాధానపడుట కష్టమవుతుంది (ఉదా: యోహాను 9:3). ఇంతవరకు స్పష్టమైనది: సంఘ క్రమశిక్షణ అనగా నీతిగా కోపమును తెలుపు ఏకైక ఉద్దేశము కాదు. అది తీర్పు దినమున పాపి యొక్క ఆత్మను ప్రభువు కొరకు సంపాదించు ఉద్దేశమైయున్నది.

## సంఘమును శుద్ధిచేయుట (5:6-8)

సంఘము త్వరగా మరియు నిర్ణయాత్మకముగా స్పందించుట తప్పకుండ చేయవలసిన పని. క్రీస్తు ప్రాయశ్చిత్తార్థమైన పని యొక్క ఉదాహరణగా అపొస్తలుని ద్వారా పస్కా పండుగ వాడబడినది. పాపములో జీవిస్తున్న మనిషిని క్రమపరచమని పౌలు సంఘమును అర్థించినాడు. క్రీస్తుద్వారా కడుగబడిన క్రైస్తవులు, దేవునిచేత రూపింపబడిన ప్రజలవలె జీవించవలెను. క్రీస్తుసంఘ పరిశుద్ధత ఆయన పేరును ధరించిన ప్రజల యొక్క భక్తిగల జీవితములలో ప్రతిబింబిస్తుంది.

**6మీరు అతిశయపడుట మంచిదికాదు. పులిసిన పిండి కొంచెమైనను ముద్దంతయు పులియజేయునని మీరెరుగరా? 7మీరు పులిపిండి లేనివారు గనుక క్రొత్తముద్ద అవుటకై ఆ పాతదైన పులిపిండిని తీసిపారవేయుడి. ఇంతే కాక క్రీస్తు అను మన పస్కా పశువు వధింపబడెను 8గనుక పాతదైన పులిపిండితోనైనను దుర్మార్గతయు దుష్టత్వమునను పులిపిండితోనైనను కాకుండ, నిష్కాపట్యమును సత్యమునను పులియని రొట్టెతో పండుగ ఆచరింతము.**

**వచనము 6.** మారుమనస్సుకు ముందు అణకువ అవసరమైయున్నది. కొరింథీయులు ఉప్పొంగుట విభజనలకు మరియు పౌలుపై పిర్యాదులు చేయుటకు తోడ్పడినది. వారి తలలు సిగ్గుతో వంచుకొనియున్నప్పుడు ఈ సహోదరులు గర్వముతో తమ గడ్డములను పైకెత్తుకొనినారు. ఉప్పొంగుట, సిగ్గు, అతిశయము మరియు అణకువ అన్నీ ఒకదానికొకటి అనుబంధముగా ఉన్నవి. మీరు **అతిశయపడుట మంచిదికాదు**

అని పౌలు తన తీర్పును స్పష్టపరచినాడు. తన తండ్రి భార్యతో పాపములో జీవిస్తున్న వ్యక్తిని సంఘము సహించుట, అతిశయము, ఉప్పొంగుట అను మహామారి రోగలక్షణములై యున్నవి (1:29; 3:21; 4:6, 18; 5:2; 8:1). మారుమనస్సుకు అవసరమైన స్వపరీక్ష మరియు అణకువలకు అతిశయము ఆటంకమవుతుంది. అతిశయము సంఘమును లోకముతో సాటిచేస్తుంది; అది క్రీస్తు పేరుకు అగౌరవమును తెచ్చుటకు మరియు ప్రభువు దీవెనలనుండి విశ్వాసులు ఖండింపబడుటకు కారణమవుతుంది.

వంటగదిలోనుండి ఒక ఉదాహరణను తీసికొని పౌలు తన విషయమును నొక్కి చెప్పినాడు. పులిపిండి ఒక చిన్న ముద్దను తీసికొని ఎక్కువ పిండిలో కలిపినట్లయితే అది నిశ్శబ్దముగా, వేగముగా ఆ పెద్ద ముద్దంతటిని పులియబెడుతుంది. **పులిసిన పిండి కొంచెమైనను ముద్దంతయు పులియజేయును**, అని అతడు చెప్పినాడు. యేసు పులిపిండిని గూర్చి అనుకూలముగా మాటలాడినాడు: పరలోక రాజ్యము పులిపిండివలె లోకములోనికి చొచ్చుకు పోతుంది (మత్తయి 13:33); అయితే చెడు కూడ పులిపిండివలె వ్యాపిస్తుంది. పాపము నిద్రాణమైయుండి ఎదుర్కొనుటకు సిద్ధముగా ఉంటుందని, ప్రభువు తన ప్రజల పరిశద్ధ జీవితముల కొరకు వనరులను కూడ ఇచ్చినాడు. విశ్వాసులైన క్రైస్తవుల సమూహములో, ఇబ్బందిపడుతున్న శిష్యులు ఆధారమును వెదకుతారు మరియు చెడును ఎదుర్కొనుటకు తీర్మానించుకొంటారు. పాపము, సంఘములో తెరువబడిన ద్వారమును చూచినప్పుడు, అది సంఘ బలహీనతని తీర్మానించు కొంటుంది, అప్పుడు భక్తిహీనత ప్రభలుతుంది. సంఘ సభ్యులు ఒకరికొకరు దగ్గరగా అంటిపెట్టుకొని ఉండవలెను. ఏ ఒక్కరి పాపము అతని స్వంత వ్యవహారము కాదు. క్రీస్తు పేరు ధరించు ప్రతివారు, తన సహోదరుని కనిపెట్టుకొని ఉండుటలో తెలివి కలిగి ఉండవలెను (ఆది. 4:9 చూడండి). పులిపిండి ముద్దంతంటిని పులియ బెట్టినట్లు, ఒకవ్యక్తి పాపము శరీరమంత వ్యాపించగలదు.

అపొస్తలునికి కొరింథులో నిరుత్సాహపరచుట పెరుగుదలవల కనిపిస్తుంది, అతడింక ప్రజల తప్పులతో వ్యవహరిస్తు వారిని మారుమనస్సునకు పిలుస్తున్నాడు. దేవుని రాజ్యములోని పనివారు, క్రీస్తు కోరికలను తప్పుగా అర్థము చేసికొనువారిని లేక వాటిని పట్టించుకొనని వారిని ఎదుర్కొన్నప్పుడు నిరాశ చెందకూడదు. యేసు మరియు బాప్తిస్మమిచ్చు యోహానువలె, పౌలు పాపముతో ఎప్పుడు రాజీపడలేదు. తప్పుబోధను హత్తుకొన్నవారిని, దుర్నీతివలన దోషారోపణ నెదుర్కొన్న వారిని కనుగొనినప్పుడు అతడు తన ప్రయత్నమును విడిచిపెట్టలేదు. హద్దులలో క్రైస్తవుడుగా ఉండుట అనగా అనావశ్యముగా జోక్యము చేసికొనువాడగుటే. Francis Schaeffer ఇలా వ్రాసినాడు:

> దేనిని పరిష్కరించలేని, సరైన విషయమేమైయుంటుందో అని వారి మనస్సులలో భావనాత్మకమైన ముందు ఊహలు కలిగియున్న ప్రజలనుబట్టి అద్భుతమైన అనేక విషయములు నాశనము చేయబడినవని నేను గట్టిగా ఒప్పింపబడినాను, ఆ విధముగా ఉండవలసినవి నలుగగొట్టబడినవి.[3]

**వచనము 7.** తన తండ్రి భార్యతో జీవిస్తున్న వ్యక్తి కొరింథులోని సంఘమునుండి పరిశుద్ధపరచవలసిన పాపముయొక్క పాత పులిపిండియై యున్నాడు. క్రీస్తు స్వరూపములోనికి మారుటకు సంఘము కడుగబడి క్రొత్తదిగా చేయబడవలసిన అవసరమున్నది. శరీరము ఎలా ఉండవలెనని క్రీస్తు సృష్టించినాడో అలా అనగా శరీరేచ్ఛలను జయించు పరిశుద్ధ ప్రజలుగా ఉండునట్లు పట్టుపట్టునట్లు పౌలు ఈ విశ్వాసులను అర్థించినాడు. **క్రీస్తు అను మన పస్కా పశువు** దేవునికి ఘనత తెచ్చు పరిశద్ధ ప్రజలను తయారుచేయుట కొరకు మరణించినాడు.

NASBలో 7 వచనములో "గొఱ్ఱెపిల్ల" అను మాట కనిపించదు, అయితే పౌలు యేసు "మన పస్కా పశువు" అని పిలిచినాడు మరియు ఆయన "వధింపబడెను" అని జతచేసినాడు. క్రీసు, పస్కా పండుగనాడు సాదృశ్యరూపముగా సిలువపై బలి అర్పింపబడినాడని అపొస్తలుడు చెబుతున్నట్లు కనిపిస్తుంది. సాంకేతికముగా, పస్కా పశువు, గొఱ్ఱెపిల్లగాని, మేకపిల్లగాని అయివుండవలెను (నిర్గమ. 12:5), అయితే అది సాధారణముగా గొఱ్ఱెపిల్ల. పస్కా గొఱ్ఱెపిల్లను ఊహించుకొనుట క్రీస్తువైపు చూచుటకు రెండు వేరువేరు మార్గములను అందిస్తుంది. మొదట, *గొఱ్ఱెపిల్ల హానిలేని అమాయకత్వమును* సూచిస్తుంది. అయితే పస్కా బలిగా యేసు యొక్క సందర్భము దేవుని గొఱ్ఱెపిల్లగా ఎల్లప్పుడు అమాయక త్వముపై దృష్టి నిలుపునట్లుగా చేయదు. అది సాధారణముగా, దాని రెండవ ఊహలో, *పాపముల కొరకు ఆయన ప్రాయశ్చిత్తమును ప్రకటిస్తుంది,* లేక ఆయన ప్రాయశ్చిత్తము పాపమునకు విరోధముగా దేవుని ఉగ్రతను సూచిస్తుంది. ఈ దృశ్యము, "సువార్తకు లోబడని వారి"పై ఆయన తీర్పు తీర్చునప్పుడు విశ్వాసుల పాపములను ఆయన దాటిపోవుట మనస్సునకు తెస్తుంది (2 థెస్స. 1:6-8). యోహాను పేతురు ఇద్దరు యేసును "గొఱ్ఱెపిల్లగా" సూచించు చుండగా (యోహాను 1:29, 36; ప్రకటన 5:6; 1 పేతురు 1:19 చూడండి), వీరిద్దరిలో ఎవరు ఆయనను ప్రత్యక్షముగా పస్కా గొఱ్ఱెపిల్లగా చిత్రీకరించలేదు. యేసును "గొఱ్ఱెపిల్ల"గా సూచించు ప్రతి సందర్భములోను పస్కా ఉద్దేశింపబడినదని ఆలోచించుట తప్పవుతుంది.

ఈ వాక్యభాగములో, యోహాను 19:36లో నిర్గమ. 12:46 యొక్క ఉదాహరణ ఉన్నట్లు, ప్రభువు నిజముగా పస్కా గొఱ్ఱెపిల్ల ఆలోచనయై యున్నాడు. 5:7 తర్జుమాలో NIV, NRSV రెండు "గొఱ్ఱెపిల్ల"ను సరిగా సూచించినవి.

**వచనము 8.** అపొస్తలుడు పస్కా పండుగను సూచిస్తున్నాడు. ఈ విందు సంతోషించుటకు ఉత్సాహించుటకు సమయము, ఒక జనముగా యూదా సమాజము దాని పుట్టుకను ప్రతిబింబించు సమయము. ఇక్కడ పౌలు మొదటి చదువరులు అత్యంత విరుద్ధతను గుర్తించి ఉంటారు: ఈ పండుగ కాలములో విశ్వాసుల యొక్క పరస్పర సాన్నిహిత్యము అన్యుల దేవతలైన డియోనైసస్లేక సైబేల్ (Dionysus or Cybele)లను గౌరవించు అశ్లీల పూజా సంబంధమైన లక్షణములుగల ఆత్మతృప్తి, దుష్టత్వము లాంటిది కాదు. భోజన శాలలో బద్ధ వైరముతో కయ్యానికి కాలు దువ్వుతు సహవాస భోజనపంక్తిలో కూర్చున్న తోటి క్రైస్తవుని పోల్చి చూచినప్పుడు, నేడు మన ప్రపంచములో అదే విరుద్ధత కనిపిస్తుంది. **పండుగ జరుపుకొనుటకు** సంఘము దాని కూడికలో, దాని ఆరాధనలో, మరియు దాని జీవితములో భాగము పంచుకొనవలెను.

పండుగ జరుపుకొనుటకు ఆధారము; సంఘ ఏకత్వము. దాని సామాన్య ఒప్పుకోలు, పరిశుద్ధతకొరకు దాని సమర్పణ, నిరీక్షణ మరియు సహవాసము ద్వారా రుజువు చేయబడుతుంది.

క్రైస్తవుల, అన్యుల ఉత్సవముల మధ్య పులియని రొట్టెల పండుగ కాలము విరుద్ధతను అధిక ప్రకాశవంతము చేసినది. **నిష్కాపట్యము, సత్యము అను పులియని రొట్టె** యొక్క సంపూర్ణత; దుర్మార్గము, దుష్టత్వములో కరిగించుటకొరకు పులిపిండి అలంకారమైనది. తన తండ్రి భార్యతో జీవిస్తున్న ఆ మనిషి ఇంతకుముందు చెప్పిన చెడిపోయిన జీవిత పద్ధతిలో ఉండుటకు కూడ తగదు, మరియు అది పులిపిండిలేని క్రొత్తజీవిత పద్ధతుల కొరకు ఆలోచింపలేనిది. "పులిపిండి"యొక్క అపాయము "పండుగ జరుపుకొనుట" యొక్క ఉద్దేశము కూడుకొనిన సంఘమునకు అన్వయించబడినది. ఒక సమాజముగా క్రైస్తవులను కలిపి ఉంచే సిమెంటు, అనుదిన కూడిక. "కూడి వచ్చునప్పుడు" (5:4) "మీరు సంఘమందు కూడియున్నప్పుడు" (11:18), మరియు "సంఘమంతయు ఏకముగా కూడి" (14:23) అను వాక్యములలో పౌలు ఈ కాలములను సూచించినాడు.

"నిష్కాపట్యమును సత్యమునను పులియని రొట్టె," సమాజముగా కూడి "పండుగ" నుత్సహించుటను ద్విగుణీకృతము చేస్తుంది, పౌలు మరియు అతని చదువరుల మనస్సులలోనికి అది బహుశా ప్రభువు రాత్రి భోజనమును తీసికొనివచ్చి ఉండవచ్చును. అన్యుల మత పండుగలలో అభ్యసించు ప్రత్యేక ప్రవర్తనలతో "విందును" పాటించుటనుండి వచ్చిన భక్తిగల జీవిత శైలిని వ్యతిరేకించుట అపొస్తలుని ఉద్దేశమైయుండవచ్చును. దేవతలను గౌరవించు పండుగలతో వ్యభిచారము కలిసి ఉన్నదని పురాతన గ్రంథకర్తలు వ్రాసినారు.[4] "మన పండుగ," "వారి పండుగల" మధ్య విరుద్ధత, క్రీస్తు పండుగ తన అనుచరులు భక్తిగల ప్రజలుగా ఉండవలెనని, సహోదరులు అలా ఉండుటకు పిలువబడుచున్నారని సవాలుచేయుటకు పౌలుకు మంచి ఉదాహరణగా పనికివచ్చినది. ప్రభువు రాత్రి భోజనములో పులియని రొట్టెను ఉపయోగించుట ఈ వాక్యభాగములో వ్యంగ్యముగా సూచించబడినది. ప్రభువు రాత్రి భోజనములో పులియని రొట్టెను వాడవలెనని క్రొత్తనిబంధనలో ప్రత్యక్షముగా ఎక్కడ ఉదహరించబడలేదు. అయితే పస్కా పండుగ సమయములో, యూదులు కేవలము పులియని రొట్టెను మాత్రమే వాడు సమయములో యేసు అధికార పూర్వక ఆదేశమును స్థాపించినాడు (నిర్గమ. 12:8).

## ఆజ్ఞను స్పష్టపరచుట (5:9-13)

తన తండ్రి భార్యతో జీవిస్తున్న మనిషికి సంబంధించి కొరింథీ క్రైస్తవులను గద్దించి, హెచ్చరించు క్రమములో, పౌలు వారికి వ్రాసిన గత పత్రికను గూర్చి సూచించినాడు. ఆ పత్రికలో ఆయన చర్చించిన విషయమును వారు అపార్థము చేసికొనినారనునది స్పష్టము. వారి అపార్థము ఆ సమయములోని పరిస్థితిని కొంత భరించవలసి యున్నందున, అపొస్తలుడు తన మందలింపును వివరించ వలసివచ్చినది. సంఘము

తన సభ్యులమధ్య ఉన్న దుర్నీతిని సహించకూడదను తన ప్రస్తుత ఆజ్ఞను గత పత్రిక కలిగియున్నదని అతడు సమర్ధించుకొనినాడు.

**[9]జారులతో సాంగత్యము చేయవద్దని నా పత్రికలో మీకు వ్రాసియుంటిని. [10]అయితే ఈ లోకపు జారులతోనైనను, లోభులతోనైనను, దోచుకొనువారితోనైనను, విగ్రహారాధకులతోనైనను, ఏమాత్రమును సాంగత్యము చేయవద్దని కాదు; ఆలాగైతే మీరు లోకములోనుండి వెళ్ళి పోవలసివచ్చును గదా? [11]ఇప్పుడైతే, సహోదరుడనబడిన వాడెవడై నను జారుడుగాని లోభిగాని విగ్రహారాధకుడుగాని తిట్టుబోతుగాని త్రాగుబోతుగాని దోచుకొనువాడుగాని అయియున్నయెడల, అట్టివానితో సాంగత్యము చేయకూడదు భుజింపనుకూడదని మీకు వ్రాయుచున్నాను. [12]వెలుపలివారికి తీర్పు తీర్చుట నాకేల? వెలుపలివారికి దేవుడే తీర్పు తీర్చును గాని [13]మీరు లోపలివారికి తీర్పు తీర్చువారు గనుక ఆ దుర్మార్గుని మీలోనుండి వెలివేయుడి.**

**వచనము 9.** ఇంతకుముందు పౌలు వ్రాసినానని చెప్పిన పత్రిక క్రొత్తనిబంధనలో మనకొరకు భద్రపరచబడలేదు. పత్రికను గూర్చి ఇక్కడ సూచించుట తప్ప క్రైస్తవులకు మరేమి తెలియదు. పౌలు దీనిని ఎఫెసునుండి వ్రాసినాడని ఊహాగానము. అలాగైతే, మనమిప్పుడు 1 కొరింథీయులకు అని పిలుస్తున్న పత్రిక పౌలు ఎఫెసులో ఒకటి లేక అంతకన్న ఎక్కువ కాలము ఉన్న తరువాత వ్రాసియుండవచ్చును. లైంగిక దుర్నీతితో కలిసియుండవద్దని గత పత్రికలో పౌలు వారిని అర్థించినాడు, అనగా అలాంటి ప్రవర్తనను వారు తేలికగా అంగీకరించ కూడదని అర్థము. పాపమును వారు అల్పమైన విషయముగా పరిగణించకూడదు. ఇంతకుముందు పత్రిక మరియు 1 కొరింథీయులకు వ్రాసిన పత్రిక రెండండిలో, పౌలు రాజ్యపు సరిహద్దులతో సంబంధము కలిగి ఉన్నాడు. సంఘము తన సహవాసమును విస్తృతి పరచుకొన్న ప్పుడు, ఆ సూచనతో అది దాని ఆమోదమును, చివరికి దాని అభిప్రాయమును కూడ విస్తృతి పరచుకొంటుంది. సంఘము క్రీస్తు శరీరము. అది దేనిని ఆమోదిస్తే అది క్రీస్తు ఆమోదముగా సూచించబడుతుంది. సంఘ హద్దులు, విశ్వాసమును ఒప్పుకొనుటద్వారా మరియు అది అనుసరించు జీవన విధానము ద్వారా నిర్వచించబడతాయి. విశ్వాసులు **జారులతో సాంగత్యము** స్వేచ్ఛగా చేసినప్పుడు, కొంతకాలమునకు ఆ గుంపు ఇక ఎంత మాత్రమును క్రీస్తుకు సంబంధించిన సంఘముగా ఉండదు.

గత పత్రికను గూర్చిన అపొస్తలుని సూచన, ప్రేరణ మరియు చట్టములను గూర్చిన ప్రశ్నలను రేపుతుంది. అపొస్తలుడు వ్రాసిన ప్రతిది పరిశుద్ధాత్మ ప్రేరితమేనా? అతని పత్రికలు అన్నీ కాక, కొన్నే క్రొత్తనిబంధనలో ఎందుకు చేర్చబడినవి? ఈ ప్రశ్నలన్నింటికి కచ్చితమైన జవాబులు అందించగలనని ఎవరు ఊహించలేకుండగా, కొన్ని సత్యములు స్పష్టమైయున్నవి: (1) పేతురు, పౌలు, లూకా, యోహాను మరియు ఇతర క్రొత్తనిబంధన గ్రంథకర్తలు లేఖనములలో భాగముకాని అనేక విషయములను జరుగదగినవిగా వ్రాసినారు. (2) క్రీస్తు అపొస్తలులను మరియు ప్రేరేపితులైన ఇతర వ్యక్తులను వారి మాటలలో మరియు వ్రాతలలో పరిశుద్ధాత్ముడు నడిపించినాడు. పౌలు గత పత్రిక ప్రస్తుత పత్రికవలె అధికారపూర్వకమైనదవుటవలన పౌలు నివేదించినాడు.

(3) క్రొత్తనిబంధన రూపొందించుటలో పరిశుద్ధాత్మయొక్క నడిపింపు ఆయన కోరుకొన్నట్లుగా అలాంటి పనిని చేర్చుటకు పొడిగించబడినది. క్రొత్తనిబంధన తయారుచేయుటకు ఆత్మ వేరువేరు ప్రతులను ప్రేరేపించుటయే కాక, రాబోయే యుగములలో విశ్వాసుల యొక్క నడిపింపు కొరకు ఈ ప్రతులు భద్రపరచబడునట్లు సంఘములో, సంఘముద్వారా కూడ పరిశుద్ధాత్ముడు పనిచేసినాడనునది క్రైస్తవుల విశ్వాసము. (4) క్యానన్ (ప్రమాణిక రచనలు) ముగించబడినవి. నేడు పౌలు లేక యోహానుచేత వ్రాయబడినదని గుర్తింపబడి పైకి కనిపించే పత్రిక, క్రొత్తనిబంధనలో భాగముగా చూడబడదు. క్యానన్ (ప్రమాణిక రచనలు) నిర్వచించుటలో పరిశుద్ధాత్మ తన పనిని ఇంతకుముందే ముగించినాడు.

**వచనము 10.** మాదిరికరమైన పరిశుద్ధత కొరకైన పిలుపు, లోకమునుండి పూర్తిగా విడిపోవుట కొరకైన పిలుపుగా స్పష్టముగా వ్యాఖ్యానించబడినది. ఒకవేళ పౌలు శత్రువులు, అతని హెచ్చరికను అనగా అభ్యసింపలేని జీవిత విధానమును అతడు కోరుతున్నాడని, రుజువుగా విన్నవించి యుండవచ్చును. 5:9-13లో అపొస్తలుడు తన ఆజ్ఞను స్పష్టము చేసినాడు.

క్రైస్తవుడు, **ఈ లోకపు జారులతో**, దుర్నీతిపరులైన ప్రజలందరితో సంబంధమును తప్పించుకొననక్కర లేదని అతడు చెప్పినాడు. అలా తప్పించు కొనుట వలన వారు **లోకములోనుండి వెళ్ళిపోవలసి వచ్చును.** ప్రభువు శరీరములో వారు మెచ్చుకొను ఒకరకమైన ప్రవర్తనను గూర్చి లేక దానిన సహించుటను గూర్చి క్రైస్తవులు కొంత చెప్పవచ్చును. ఇతర పాపములకంటె లైంగిక దుర్నీతి కొంత వేరైన క్రమములో ఉన్నదని అతని చదువరులు ఊహించుకొనకుండునట్లు, **లోభి, విగ్రహారాధకుడు, తిట్టుబోతు** అను మాటలను చేర్చుతు అపొస్తలుడు జాబితాను పెద్దది చేసినాడు. తన తండ్రి భార్యతో జీవిస్తున్న మనిషికి తాను లెక్కించిన పాపములు ప్రత్యక్ష సంబంధము కలిగిలేవు.

లోకమును మూసివేసి, పరిశుద్ధత ఏలునట్లు, క్రైస్తవ సన్యాస సమూహములలో క్రైస్తవులు ఏకాంతముగా ఉండుట మంచిదని కాలములో ఒక స్వరము పట్టుపట్టి వాదించినది. ఆ ఉద్దేశమునకు స్పందన సన్యాసుల మఠములలోను, సన్యాసినుల ఆశ్రమములలోను కనిపిస్తుంది. విడిపోయి ఉండుటకంటె అతి కష్టమైన పనిని యేసు తన అనుచరులకు ఇచ్చినాడు. లోకములోనికి వెళ్ళి పాపులకు బోధించమని, తమ స్వంత పరిశుద్ధతను కాపాడుకొంటు విశ్వాసము మంచితనము వారికి నోకేలాగ చేయమన్నాడు. సంఘము గోడలవెనుక దాగుకొనుట ద్వారా లోకమునుండి తనకు తాను వంటరిగా ఉండలేదు. యుద్ధసన్నద్ధమైన దేవుని సంఘమునకు పాతాళ లోకపు ద్వారములు కాపలాగా ఉన్నవి (మత్తయి 16:18). క్రైస్తవులు దేవుని ఎరుగనివారినుండి తప్పించుకొను మార్గమును వెదకకూడదు; పాపపు చెరలో ఉన్న వారిని మనము ఎదుర్కొని స్వతంత్ర్యము మరియు జీవముగల మార్గమునకు వారిని నడిపించవలెను.

**వచనము 11.** తన గత పత్రికలో, లోకముతో కలసి ఉండు అవసరతను గూర్చి విశ్వాసులకు పౌలు ఏ ఆజ్ఞను జతచేయలేదు. యేసు తన స్వంత బోధలో దానిని చేసినాడు: వారెక్కడ జీవించినప్పటికి, ఆయన శిష్యులు అంధులైనవారికి వెలుగుగా

ఉండుటకు, కొండమీద కట్టబడిన పట్టణమువలె ఉండుటకు పిలువబడియున్నారు (మత్తయి 5:14). పౌలు గత పత్రిక అవిశ్వాసులను సంబోధించలేదు. దానికి బదులు, **సహోదరుడనబడిన వాడెవడైనను [అవినీతిపరుడైతే] అట్టివానితో సాంగత్యము చేయకూడదు** అని కొరింథీ క్రైస్తవులకు ఆజ్ఞాపించినాడు. అతడు ఇంతకుముందు చేసినట్లు, **ఎవడైనా జారుడుగాని, లోభిగాని, విగ్రహారాధకుడుగాని, తిట్టుబోతుగాని, త్రాగుబోతుగాని, దోచుకొను వాడుగాని అయి ఉన్నయెడల** అని వీరందరిని చేర్చుటద్వారా అవినీతి హద్దును విస్తరించినాడు. విశ్వాసియైన క్రైస్తవుడు ఈ పాపములలో ఒకటైనా ఆరోపింపబడిన "సహోదరునితో" కనీసము కలిసి **భుజించకూడదు.**

యేసు శత్రువులు ఆయనకు విరోధముగా చేసిన ఆరోపణలకు సంబంధించి పౌలు ఆజ్ఞ ప్రశ్నలను లేవనెత్తుతుంది. శిష్యులను పరిసయ్యులు ఇలా అడిగినారు, "మీ బోధకుడు సుంకరులతోను పాపులతోను కలిసి ఎందుకు భోజనము చేయుచున్నాడు?" (మత్తయి 9:11). కొరింథులో కొందరు సహోదరులు అవినీతిపరులుగా మారి మరలా క్రైస్తవులైనప్పుడు, యేసుతోపాటు భోజనమునకు కూర్చున్న పాపులకు దేవుని ప్రజలైయ్యే అవకాశము లేదా? యేసు వారి జీవిత విధానమును ప్రోత్సహించినాడా? క్రైస్తవ ఉద్దేశములపై ఆధారపడి తనను తాను విశ్వాసిగా పిలుచుకొను ఒకడు, దేవుని చిత్తమును పట్టించుకొనకుండ బహిరంగముగా జీవిస్తుండగా, వానితో ఒక క్రైస్తవుడు సాంఘీకముగా సాంగత్యము చేయుట తప్పా, ఒప్పా? దేవుని ప్రేమ సందేశమును ప్రకటించుట మరియు ఒకని మారుమనస్సునకు పిలచుట అతని ఉద్దేశమైనట్లయితే, అప్పుడు, "అలాంటి వానితో భుజించుట" దేవుని మహిమకొరకే అవుతుంది. అయితే ఒక విషయము దగ్గర, పాపముతో జీవించుచున్న వ్యక్తితో విందును ఆనందించుట, పాపి ప్రవర్తనను మన్నించుట అవుతుంది. ఒక విధముగా, ఇది అవిశ్వాసికి తప్పు గుర్తును విడిచిపెట్టినట్లవుతుంది. క్రీస్తు సువార్త ద్వారా ప్రేరేపితులు కానివారు, అలాంటి జీవిత విధానమును గూర్చి తీవ్రతలేకుండ పరిశుద్ధ జీవితమును గూర్చి మాటలాడి సంఘమునకు బాధ్యతను అప్పగిస్తారు.

**వచనము 12.** యేసే క్రీస్తని, దేవుని కుమారుడని వారు విశ్వసించ వలెను; వారి పాపముల విషయమై మారుమనస్సు పొందవలెను; మరియు ఆయనలోనికి ముంచబడుట ద్వారా బాప్తిస్మము పొందవలెన నునది, క్రీస్తుకు వెలుపల ఉన్నవారికి, క్రైస్తవుల సందేశమని కొరింథీ సంఘము ఎరుగవలెనని పౌలు కోరుకొనినాడు. అలంకారముగా, **వెలుపలివారికి తీర్పు తీర్చుట నాకేల?** అని అపొస్తలుడడిగినాడు. అవిశ్వాసి యొక్క వ్యక్తిగత పాపముపై తీర్పు తీర్చుట క్రైస్తవుని పని కాదు. త్రాగుబోతుతనమును గూర్చో లేక లోభత్వమును గూర్చో అవిశ్వాసిని ఎదుర్కొనుటకు బదులు ఎవరూ నీతిమంతులు కాదని అతనిని ఒప్పించుట క్రైస్తవుని బాధ్యతయైయున్నది. క్రీస్తు సిలువనుండి వచ్చు క్షమాపణ, కృప ప్రతి పాపికి అవసరమైయున్నది. ప్రభువు, పాపులందరిని విమోచనా బల్లయొద్దకు ఆహ్వానించుచున్నాడు.

**లోపటివారికి** అనగా సంఘములో ఉన్నవారికి **తీర్పు తీర్చుట** క్రైస్తవుల వేరొక

పనియైయున్నది. అలాంటి తీర్పులు అవసరమైయున్నవి. ప్రతిఒక్కరి పాపములను కనుగొనుటకు సహోదరులను ఒక కంట కనిపెట్టి ఉండుట లేక వేగుచూచుట క్రైస్తవునికి సాకు కాదు. అయితే అది ఇతరుల ఉద్దేశములపై తీర్పు తీర్చు హక్కును మనకివ్వదు (మత్తయి 7:1, 2; యాకోబు 4:11). అయితే, ఇలా చేయవచ్చును, ఒక విశ్వాసి మారుమనస్సుపొందని పాపముతో బహిరంగముగా జీవిస్తున్నప్పుడు, క్రైస్తవులంతా ఏకముగా ఆ పాపపు ప్రవర్తనను గద్దింపవచ్చును. “అగ్నిలోనుండి లాగినట్లు కొందరిని రక్షించుడి” అని యూదా విశ్వాసులను హెచ్చరించినాడు.

**వచనము 13.** అవిశ్వాసులకు క్రీస్తును ప్రకటించిన తరువాత మరియు క్రీస్తుకు విధేయత చూపమని అర్థించిన తరువాత, క్రైస్తవులు తమ తీర్పులను దేవునికి అప్పగింపవలెను. ఈ మధ్యలో, దేవునికి విరోధముగా బహిరంగ తిరస్కారముతో జీవిస్తున్న సభ్యుని సంఘము వారిలోనుండి దూరముగా ఉంచవలెను. ద్వితీ. 17:7లోని మాటను ఉదహరించుట ద్వారా 5:13లో: **ఆ దుర్మార్గుని మీలో నుండి వెలివేయుడి** అని అపొస్తలుడు ఈ ఆజ్ఞను నొక్కిచెప్పినాడు.

ఈ విషయములో పౌలు మార్గనిర్దేశనమునకు విధేయత చూపుట కష్టము ఎందుకంటె సంఘముకూడ తన సభ్యులను పోషించి బలపరచవలసియున్నది, వారు మారుమనస్సు పొందినప్పుడు పాపులను క్షమించి, వారిపై కృపా కనికరములను చూపవలెను. కృపా కనికరములు ఎప్పుడు వేరుచేయబడసేరవు; అయితే క్రైస్తవుడనని చెప్పుకొనువాడు దేవునికి విరోధముగా బహిరంగ తిరస్కారమును కొనసాగించినప్పుడు, సంఘము అలాంటి ప్రవర్తనను అంగీకరించలేదు. అదెంత కష్టతరము, క్లిష్టము అయినప్పటికి, సంఘము తన తప్పిపోయిన సభ్యులను క్రమపరచవలసియున్నది.

## అన్వయము

### స్పష్టమైన సమాచారముకొరకు పిలుపు

ఆజ్ఞలు ఎల్లప్పుడు స్పష్టముగా ఉండవు. ఉదాహరణకు, పిల్లల మందు సీసా చీటీపై ఇలా ఉంటుంది, “సీసాలోనుండి పాప త్రాగుచున్నప్పుడు, దానిని ప్రక్కకు తీసి ప్రవహిస్తున్న నీటిక్రింద ఉంచవలెను. పాప తాజా పాలపై పెరగకపోయినట్లయితే, దానిని వేడిచేయవలెను.” “దానిని” అను సర్వనామము యొక్క పూర్వ పదముపై గ్రంథకర్త జాగ్రత్తగా ఉంచిన శ్రద్ధద్వారా ఎక్కువ స్పష్టతను (తక్కువ అంగీకరించుటను) సాధించ వచ్చును.

దానిని పాటించుటలో చాలామంది తప్పుగా ఓదార్పు పొందుతారు, అపొస్తలుడైన పౌలు కూడ కొన్నిసార్లు సమస్యలను కలిగియున్నాడు. అవినీతిపరులైన ప్రజలతో సాంగత్యము చేయవద్దని కొరింథీ క్రైస్తవులకు ఆయన చెప్పినప్పుడు కచ్చితముగా తనకుతానే స్పష్టముగా లేడు (5:9). వారు ఏమిచేయవలెనని అతని ఉద్దేశమో స్పష్టము చేయునట్లు తనను అనుమతించమని పౌలు కొరింథీయులను కోరుకొనినాడు.

అపొస్తలుడు అన్యులకొరకు, ఓపికపట్టండి, దగ్గరగా శ్రద్ధ చూపండి, అని క్రైస్తవులతో చెప్పవలసివస్తే, అతనిని మరల వివరించనివ్వండి, నేడు క్రైస్తవులు పెద్దలు, బోధకులపట్ల అదే కృపను కచ్చితముగా చూపిస్తారు. చాలామంది ప్రజలు ఏదోఒకసారి, స్పష్టముగా సమాచారమునిచ్చుటలో తప్పిపోతారు.

## పాపముతో వ్యవహరించుట

సంఘము తన సభ్యులపై ఏదోఒక విధమైన క్రమశిక్షణా చర్యను అనుసరించక పోయినట్లయితే, ఒకే విశ్వాసమును ఒప్పుకొనుటద్వారా మరియు ఒకే జీవిత విధానమునకు సమర్పించుకొనుట ద్వారా నిర్వచింపబడిన ప్రజలున్న సంఘము ఉండదు. బహాటముగా పాపములో జీవించిన దాని సభ్యులలో ఒకని కొరింథు సంఘము సహించినప్పుడు, వారు క్రీస్తు శరీరము యొక్క పరిశుద్ధత విషయములో రాజీపడినారు. సంఘ క్రమశిక్షణను అభ్యసించుట క్రైస్తవ సమాజము ఎదుర్కొను అతి కష్టమైన విషయములలో ఒకటి. రెండు రకముల సంఘములు ఉనికిలో ఉన్నవి: (1) ఒక సహోదరి, సహోదరుని ఎదుర్కొని మారమని లేక మారుమనస్సు పొందమని పట్టుపట్టని ప్రజలున్న సంఘము మరియు (2) వారి సభ్యులలో ఒకరిని క్రమపరచుట ద్వారా నేరము చేయుటకు కారణమైనవారున్న సంఘము. జటిల పరిస్థితి లేకుండ సంఘ క్రమశిక్షణ అరుదుగా జరుగుతుంది.

*ఫలవంతముగా ఉండుటకు క్రమశిక్షణ అనుకూలముగా పాటించబడవలసి యుంటుంది.* హాజరు విషయములో అవిశ్వాసియైన వ్యక్తియొక్క సహవాసమును తిరస్కరించుటవలన సంఘమునకు ఏ ప్రయోజనము ఉండదు, అది తన భార్యను కొట్టే భర్తకు పొడిగించినట్లు ఉంటుంది. దొంగతనము దురాశకంటె తీవ్రమైన పాపమా? పుకారు ఆహ్వానించినప్పుడు ఒక అబద్ధికుడు సహవాసమును మానుకొనినాడా? క్రైస్తవులందరు తమ జీవితములలో పాపమును ఆశ్రయించి ఉంటారు. "నీతి మంతుడులేడు ఒక్కడును లేడు" (రోమా. 3:10) అని పౌలు వ్రాసినాడు. సంఘములు మరియు క్రైస్తవ నాయకులు సంఘ క్రమశిక్షణ విషయములలో ఇబ్బందిపడి ఉండుటలో ఆశ్చర్యము లేదు!

*సరైన ఆజ్ఞలతో క్రమశిక్షణను పాటించవలసి ఉంటుంది.* తన తండ్రి భార్యతో జీవిస్తున్న మనిషికి సంబంధిచి పౌలు ఆజ్ఞలు, క్రమశిక్షణకు సహాయపడు సూచనలను ఇచ్చినవి. ఆ మనిషి పాపము బహిరంగముగా తెలియబడినది. పాపములన్ని అంత విస్తృతముగా తెలియబడుటలేదు. ఒక సహోదరి, సహోదరుడు తన పాపమును గర్వముగా అందరికి చూపించినప్పుడు, సంఘము బహిరంగముగా క్రమశిక్షణ చర్యను తీసికొనవలసియున్నది. బహిరంగ పాపమునకు బహిరంగ స్పందన.

రెండవది, ఒక వ్యక్తి పాపము, క్రైస్తవేతరుల ముందు సంఘ గౌరవమునకు కళంకము కలిగించు పాపము వంటిది. అది విశ్వాసము కోరు దానిని తక్కువ చేస్తుంది. విరుద్ధముగా చెప్పవలెనంటె, ఒకవ్యక్తి పాపము తను కోపపడినప్పుడు తప్పుమాటలను ఎన్నుకొనునది కాదు, లేక ప్రార్థించుటలో తప్పిపోవుట, తన బైబిలు చదువకపోవుట కాదు. భక్తిహీనులకు కూడ అవమానకరమైన పాపము. మూడవది, తన ప్రవర్తన

ప్రభువు చిత్తముతో సమాధాన పరచబడనిదని ఆ మనిషి బాగా ఎరిగియుండుట. తన పాపము గర్వముగలది. నాలుగవది, అతడు క్రైస్తవుల ద్వారా రహస్యముగా హెచ్చరింపబడినాడు (మత్తయి 18:15-17). ఐదవది, బయటివారి యెదుట సంఘు గౌరవమును కాపాడుకొనుట క్రమశిక్షణ యొక్క ద్వివిధ ఉద్దేశము (1 కొరింథీ. 5:1) మరియు లొంగిపోతున్న తన పాపమునుండి పాపి ఆత్మను కాపాడుట (5:5). క్రమశిక్షణకు ప్రేరేపణ వ్యక్తిగత కోపమును తెలియజేయుట, పగతీర్చుకొనుట, లేక తప్పుచేసినవానిని శిక్షించుట కాదు.

---

సూచనలు

[1]Ben Witherington III, *Conflict and Community in Corinth: A Socio-Rhetorical Commentary on 1 and 2 Corinthians* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1995), 156. [2]Friedrich Hauck and Siegfried Schulz, "πόρνη, πόρνος, πορνεία, πορνεύω, ἐκπορνεύω," in *Theological Dictionary of the New Testament,* ed. Gerhard Kittel, trans. and ed. Geoffrey W. Bromiley (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1971), 6:587. [3]Francis Schaeffer, *The God Who Is There* (London: Hodder and Stoughton, 1968), 155. [4]అపులియస్ కథ మెటామొర్ఫోసెస్ (ది గోల్డెన్ యాస్ అని పిలుస్తారు, లాటిన్లో ఉన్న ఏకైక పురాతన రోమన్ నవల దానిలో పూర్తిగా జీవించి ఉంది) ఒక ఉదాహరణ. అపులియస్ ఒక సంపన్న ఉత్తర ఆఫ్రికన్ కుటుంబానికి చెందినవాడు. అతను లాటిన్లో వ్రాసాడు కాని చివరికి రెండవ శతాబ్దపు గ్రీక్ నేపథ్యాన్ని తన కథకు ఇచ్చాడు.